
సరూర్‌నగర్ జూనియర్ కళాశాలలో నీట్ పరీక్ష రాసేందుకు వస్తున్న విద్యార్థులు


బయోమెట్రిక్ ద్వారా అభ్యర్థుల హాజరు తీసుకుంటున్న సిబ్బంది


సరూర్‌నగర్ జూనియర్ కళాశాలను సందర్శించిన ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ వేణుగోపాల్


వనస్థలిపురం కేంద్రం వద్ద హాల్ టికెట్లను చూసుకుంటున్న విద్యార్థులు

నీట్ పరీక్ష ప్రశాంతం

- రెండు గంటల ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు
- ఆలస్యంగా వచ్చిన వారికి అనుమతి నిరాకరణ

ఎల్బీనగర్, మే 4(ఆంధ్రజ్యోతి): వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, విద్యా మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్(నీట్)(యూజీ) ప్రశాంతంగా ముగిసింది. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండబోదని ముందే అధికార వర్గాలు ప్రకటించడంతో చాలా వరకు అభ్యర్థులంతా రెండు గంటల ముందే తల్లిదండ్రులు, సంరక్షకులతో కలిసి పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. అభ్యర్థులను ఉదయం 11గంటల నుంచే పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. మధ్యాహ్నం 1.30 వరకు అనుమతించి గేట్లు మూసివేశారు. మధ్యాహ్నం 2గంటలకు పరీక్ష ప్రారంభమై 5గంటల వరకు కొనసాగింది. అభ్యర్థులతో పాటు హాల్‌టికెట్, గుర్తింపు పత్రం తప్ప మరేమి అనుమతించలేదు. ముడు అం చెలుగా అభ్యర్థులను తనిఖీ చేసి బయోమెట్రిక్ తీసుకుని పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. చెవి పోగులు, ముక్కు పుడకలను సైతం తీయించారు. సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 240మందికి గాను 232మంది పరీక్ష రాయగా 8మంది గైర్హాజరయ్యారు. లింగోజిగూడలోని సరూర్‌నగర్ జడ్పీహెచ్ఎస్‌లో 480మందికి గాను 474మంది పరీక్ష రాయ గా ఆరుగురు గైర్హాజరయ్యారు. కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి నేతృత్వం లో తహసీల్దార్ వేణుగోపాల్ అన్ని పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.


హయత్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాల వద్ద విద్యార్థులను తనిఖీ చేసి పంపిస్తున్న పోలీసులు


జడ్పీహెచ్ఎస్ బహదూర్‌గూడ పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది

కంచన్‌బాగ్‌లో..

చంపాపేట : కంచన్‌బాగ్‌లోని మూడు సెంటర్లలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. కంచాన్‌బాగ్ మిధాని టౌన్‌షిప్‌లోని బీపీడీఏవీలో 600 మందికి గాను 594మంది పరీక్షలకు హాజరవ్వగా, ఆరుగు రు గైర్హాజరయ్యారు. డీఆర్డీఓ టౌన్‌షిప్‌లోని డీఏల్ఎస్ పరీక్ష కేంద్రంలో 360మందికి గాను 351 మంది పరీక్షలు రాశారు. 9మంది గైర్హాజరయ్యారు. కేంద్రీయ విద్యాలయం కంచన్‌బాగ్ పరీక్ష కేంద్రంలో 480మందికి గాను 464 మంది పరీక్షలు రాయగా 16మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు కొనసాగాయి.

బహదూర్‌గూడలో..

మన్సూరాబాద్: ఎల్బీనగర్ చౌరస్తా సమీపంలోని బహదూర్‌గూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలో నీట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ కేంద్రంలో మొత్తం 240మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 235 మంది హాజరై పరీక్ష రాయగా ఐదుగురు గైర్హాజరైనట్లు పరీక్ష కేంద్రం ఇన్‌చార్జి ఎస్.అరుణ్ తెలిపారు.


సాహెబ్‌నగర్ పరీక్షా కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు

హయత్‌నగర్ : నగర శివారు హయత్‌నగర్‌లోని మూడు సెంటర్లలో నీట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. హయత్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాల సెంటర్‌లో 600 మంది విద్యార్థులకు గాను 585 మంది హాజరైనారు. 15మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. సాహెబ్‌నగర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో 312 మందికి గాను 305మంది హాజరు కాగా ఏడుగురు గైర్హాజరయ్యారు. వనస్థలిపురం జిల్లా పరిషత్ సెంటర్‌లో 240 మందికి గాను 236 మంది హాజరు కాగా నలుగురు గైర్హాజరయ్యారు. హయత్‌నగర్ తహసీల్దార్ జానకి పర్యవేక్షణలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్‌లలో..

వనస్థలిపురం : వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్ డివిజన్లలోని సెంటర్లలో నీట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. వనస్థలిపురం ప్రభుత్వ పాఠశాల కేంద్రంలో మొత్తం విద్యార్థులు 240గాను ఇద్దరు గైర్హాజరు కాగా 238 మంది హాజరైనారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాల కేంద్రంలో మొత్తం విద్యార్థులు 312 మందికి గాను ఏడుగురు గైర్హాజరు కాగా 305 మంది హాజరయ్యారు.

అబ్దుల్లాపూర్‌మెట్ : నగర శివారు అబ్దుల్లాపూర్‌మెట్ మండల రెవెన్యూ పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్, కుంట్లూర్, రాగన్నగూడ, ఇంజాపూర్ జడ్పీహెచ్ఎస్ సెంటర్లలో నీట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. నాలుగు సెంటర్లలో మొత్తం 960మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 938 మంది హాజరై పరీక్షలు రాశారు. 22 మంది గైర్హాజరు అయినట్లు అధికారులు తెలిపారు. అబ్దుల్లాపూర్‌మెట్‌లోని నీట్ పరీక్ష సెంటర్‌ను ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి పరిశీలించారు.


కుంట్లూర్ నీట్ సెంటర్ వద్ద అభ్యర్థులను మెటల్ డిటెక్టర్ ద్వారా లోపలికి అనుమతిస్తున్న సిబ్బంది


కంచన్‌బాగ్ టౌన్‌షిప్‌లోని కేంద్రీయ విద్యాలయంలో పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు


మిధాని టౌన్‌షిప్‌లోని బీపీడీఏవీ పరీక్ష కేంద్రం వద్ద చెవి రింగులను తొలగించుకుంటున్న విద్యార్థిని

ఘనంగా భగీరథ మహర్షి జయంతి

చంపాపేట: చంపాపేట డివిజన్ దుర్గానగర్‌కాలనీలో ని నగర సంఘం భవనంలో ఆదివారం శ్రీభగీరథ మహర్షి జయంతి వేడుకలను నగర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమరేందర్‌సాగర్, వెంకటేషసాగర్, నగరాజ్‌సాగర్ భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. రమేష్‌సాగర్, సత్తయ్యసాగర్, విక్రమ్‌సాగర్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform the General Public that my client Indian Bank, Santosh Nagar Branch, Hyderabad represented by its Branch Manager that a partnership firm M/s Y V R Constructions, rep by its managing partner Sri Yeramudda Venkat Reddy intends to avail working capital loan facilities from Indian Bank, Santhoshnagar Branch, Hyderabad, by way of creating charge through equitable mortgage i.e., deposit of title deeds on their schedule of property purchased under the sale deed dt.04-08-2022 bearing Doc. No 6110/2022 registered in the office of SRO Azampura which is sold and executed by Sama Surender Reddy, Sama Subash Reddy, Naredla Aruna, Kaila Santhosha, Reddy Geeta Devi who are legal heirs & successors of original owner Late Sri Narasimha Reddy.

Whereas originally, S Narasimha Reddy has purchased schedule of property through registered sale deed no 836/1977, dated 18/05/1977 from Vinay Nagar Co -Operative Housing Society Limited., Saidabad, Hyderabad. Afterwards S Narasimha Reddy expired on 21/12/1989, as per Death Certificate GBC022102547859 from GHMC authorities leaving behind above legal heirs & successors namely Sama Surender Reddy, Sama Subash Reddy, Naredla Aruna, Kaila Santhosha & Reddy Geeta Devi.

If any person/s, institution/s. etc., having any kind of right, title, interest, charge, demand, claim or objections of what so ever nature, over the Schedule mentioned Property or any part thereof, shall contact the undersigned with written representation along with all the original documentary evidence within seven (7) days, from the date of publication of this notice, failing which my client will proceed with the sanction of working capital loan to the above said firm on mortgage of the above said property and will presume that there are no claims, interest, charges, objections, litigations of what so ever nature over the Schedule mentioned property. The objections or claims of what so ever nature, if any received thereafter shall not be entertained under any circumstances and shall be deemed to have been waived.

SCHEDULE PROPERTY

All that the Residential Municipal Nos. 17-1-383/116, (PTIN No 1041709719), 17-1- 383/116/A (PTIN No 1041709720), 17-1-383/116/B, (PTIN No 1041709694) & 17-1- 383/116/C (PTIN No 1041709721) on plot no 116, admeasuring 524 sq. yards, Situated at Vinay Nagar Colony, Saidabad, Hyderabad Telangana and bounded as under:

North: 50' Road South: Plot No 115
East: Plot No 109 West: 40' Road

Nature of Roof	Plinth area
R.C.C	1800 S.Ft, G F 1800 S.Ft, F.F

Branch Manager Indian Bank, Santhoshnagar
Branch Contact No: 7995077905

Sd/- KUCHURI KUMARA SWAMY
M.A. LLM (Tax) Spl.
Plot No.4,H.No.8-100.,
Gowthamnagar, Near P&T Colony,
Dilsukhnagar, HYD-500060
Mobile: 9246371754

సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం : కోట్ల

సైదాబాద్, మే 4(ఆంధ్రజ్యోతి): తెలంగాణ పేదలకు సన్న బియ్యం పంపిణీ నిర్ణయం చరిత్రాత్మకమని హైదరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ కొనియాడారు. ఆదివారం ఐఎస్‌సదన్ డివిజన్ సింగరేణి కాలనీలో సన్నబియ్యం లబ్ధిదారుడు శంకర్‌నాయక్ ఇంట్లో సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రంలో దారిద్రరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేష్‌నాయక్, కాంగ్రెస్ నేతలు శశియాదవ్, జగన్‌యాదవ్, నగరగారిదాస్, రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం

మన్సూరాబాద్, మే 4(ఆంధ్రజ్యోతి): మన్సూరాబాద్ డివిజన్ సూర్యోదయకాలనీ, హైవేకాలనీ రూ.17.80 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పునరుద్ధరణ పనులను ఆయా కాలనీవాసులతో కలిసి ఆదివారం కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల క్రితం వేసిన భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్లు తరచూ లీకేజీ కావడం, పెరుగుతున్న జనాభాను సైతం దృష్టిలో పెట్టుకుని పునరుద్ధరణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా కాలనీలవాసులు నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రఘుయాదవ్, నర్సింహారావు, ప్రభాకర్‌రెడ్డి, హరీష్, ఫయాజ్, రామచంద్రారెడ్డి, రవి, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు హరీష్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఈఏపీసీటీ పరీక్షకు 28మంది గైర్హాజరు

కొత్తపేట, మే 4(ఆంధ్రజ్యోతి): కొత్తపేట న్యూ నాగోల్‌లో సీఐఓఎస్ డిజిటల్ ప్రై.లి.లో ఆదివారం ఆన్‌లైన్ ఈఏపీసీటీ పరీక్షకు 28మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఉదయం షిఫ్ట్‌లో 250మంది అభ్యర్థులకు గాను 239మంది హాజరుకాగా మధ్యాహ్నం షిఫ్ట్‌లో 250 మందికి గాను 233 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఉదయం షిఫ్ట్‌లో 11మంది, మధ్యాహ్నం షిఫ్ట్‌లో 17 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఉదయం షిఫ్ట్‌లో 3మంది, మధ్యాహ్నం షిఫ్ట్‌లో నలుగురు అభ్యర్థులు ఫేస్ కంప్రెషన్‌లో ఫెయిల్ అయ్యారు. ఇతర గుర్తింపులతో వారు పరీక్ష రాశారు.

జైబాపు, జైభీం, జై సంవిధాన్

హయత్‌నగర్ : తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జైబాపు, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ నాయకుడు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, టీపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, పార్టీ అధ్యక్షురాలు మంగమ్మ, దాసుగౌడ్, ధన్‌రాజ్‌గౌడ్, మాజీ కౌన్సిలర్లు కీర్తన, సునీల్, అనురాధ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

కంచన్‌బాగ్ ఎస్‌హెచ్‌ఓగా కమల్‌కుమార్

చంపాపేట, మే 4(ఆంధ్రజ్యోతి): కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా వై.కమల్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. కామాటిపుర పీఎస్ ఎస్‌హెచ్‌ఓగా పనిచేసిన కమల్‌కుమార్ కంచన్‌బాగ్ పీఎస్‌కు బదిలీపై విచ్చేశారు. అదేవిధంగా ఇక్కడ పనిచేసిన ఎస్‌హెచ్‌ఓ శేఖర్‌రెడ్డి ఐటిసెల్‌కు బదిలీపై వెళ్లారు.

అబ్దుల్లాపూర్‌మెట్ ఎస్‌హెచ్‌ఓగా అశోక్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్ : అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా వై. అశోక్‌రెడ్డి ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన బి. అంజిరెడ్డి సైబర్ క్రైమ్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో అశోక్‌రెడ్డిని నియమిస్తూ రాచకొండ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.


ఆర్టీసీ దిల్‌సుఖ్‌నగర్ డిపో ఎదుట సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జేఏసీ నాయకులు వెంకటయ్య, నిరంజన్ తదితరులు

‘అందెల’ జన్మదినోత్సవాన.. కదం తొక్కిన ‘కాషాయ సేన’

- పార్టీ శ్రేణులు, అభిమానుల సందడి
- కిక్కిరిసిన నాదర్‌గుల్‌లోని కార్యాలయం

సరూర్‌నగర్, మే 4(ఆంధ్రజ్యోతి): బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములుయాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌లో గల బీజేపీ కార్యాలయానికి కాషాయసేన కదలివచ్చింది.. అభిమానులు తరలి వచ్చారు.. కేక్‌లు కట్ చేయించారు.. పూలమాలలు, పుదీనా దండలతో ఆయనను ముంచెత్తి అభిమానం చాటుకున్నారు. దాంతో కార్యాలయం సందడిగా మారింది. నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న అభిమానులు వాహనాల్లో రావడంతో కార్యాలయం ప్రాంతం కిక్కిరిసిపోయింది. వచ్చిన ప్రతి ఒక్కరూ ఆయనతో కేక్ కట్ చేయించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. నాదర్‌గుల్ 9వ డివిజన్ మాజీ కార్పొరేటర్ నిమ్మల సునీతాశ్రీకాంత్‌గౌడ్, బీజేపీ నాయకుడు నిమ్మల రవికాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి అందెలను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు కరవాలం బహూకరించగా దాన్ని పైకి ఎత్తి అభిమానులను సంతృప్తి పరిచారు. బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్లు, జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాల్టీలు, ఆర్కేపురం, సరూర్‌నగర్ డివిజన్లు, మహేశ్వరం, కందుకూరు మండలాల నుంచి అభిమానులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి శ్రీరాములుయాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.


తన పుట్టినరోజు సందర్భంగా పార్టీ శ్రేణులు బహూకరించిన కరవాలం ఎత్తి పట్టుకున్న శ్రీరాములుయాదవ్

రక్తదానం చేసిన అందెల..

శ్రీరాములుయాదవ్ జన్మదినం సందర్భంగా నాదర్‌గుల్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని అందెల ప్రారంభించారు. అనంతరం ఆయన స్వయంగా రక్తదానం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడానికి తరలివచ్చిన అభిమానులకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీని నమ్ముకుని చిత్తశుద్ధితో పని చేస్తున్న ప్రతి కార్యకర్తకూ తాను చివరిదాకా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్ల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, వీరకర్ణారెడ్డి, బిక్షపతిచారి, ముఖేశ్‌ముదిరాజ్, కౌన్సిల్ మాజీ ఫ్లోర్ లీడర్ శ్రీధర్‌రెడ్డి, నాయకులు ఇంద్రసేన, వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, లక్ష్మణ్, ప్రభాకర్‌రెడ్డి, అంజిరెడ్డి, పుల్లారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, వెంకటేశ్‌యాదవ్, శ్రీశైలంయాదవ్, తిరుపతి, జ్ఞానేశ్వర్, సంతోష్, కృష్ణాముదిరాజ్, రమేశ్‌యాదవ్, నర్సింహ, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


నాదర్‌గుల్‌లోని పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్న అందెల


అందెలకు శివాజీ చిత్రపటాన్ని బహూకరిస్తున్న పార్టీ నియోజకవర్గ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి తదితరులు

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, మే 4(ఆంధ్రజ్యోతి): అనతికాలంలోనే ప్రజాదరణ కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. వనస్థలిపురంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దూసరి మధుగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్, బీజేపీ ఇతర పార్టీల యువత ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు వారికి ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించడం బాధాకరమన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఎప్పుడు కరెంట్ పోలేదని, నీటి సమస్యలు రాలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధి,విధానాలు నచ్చకనే యువత బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గొని శ్రీధర్ గౌడ్, నాయకులు గడ్డం మల్లేష్‌గౌడ్, చాపల శ్రీనివాస్, మిట్టా రామ్మోహన్, ఆనంద్ రాజ్, గడల రాజునాయి, రాజేష్, రవి పాల్గొన్నారు.


ఇతర పార్టీల యువకులను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

సమాజహితానికి తపించిన ఆదిశంకరాచార్య

చంపాపేట, మే 4(ఆంధ్రజ్యోతి): సమాజం బాగు కోసం తపించిన వ్యక్తి ఆది శంకరాచార్య అని, ఆయన చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ ముందుకు సాగాలని ప్రముఖ ప్రవచన కర్త, పద్మశ్రీ గరికపాటి నర్సింహారావు అన్నారు. హస్తినాపురం డివిజన్ బైరామల్‌గూడలోని సువర్ణభారతి గోశాలలో తత్వం చారిటబుల్ ట్రస్ట్, ఆది శంకరాచార్య భక్త సమాజం ఆధ్వర్యంలో కొనసాగుతున్న జగద్గురు ఆది శంకరాచార్య జయంతి మహోత్సవాల్లో ఆదివారం గరికిపాటి నర్సింహారావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యేక అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ గరికపాటి నర్సింహారావు ప్రవచనాలను తాను ప్రతిరోజు వింటానని అన్నారు. ఆయన బోధనలు సమాజాన్ని మంచివైపు తీసుకెళ్లేవి అని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల, గరికపాటిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ సంస్థాగత ఎన్నికల కో-రిటర్నింగ్ అధికారి గీతామూర్తి, తత్వం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పశర్లపాటి శ్రీనివాస బంగారయ్యశర్మ, సభ్యులు జగన్నాథం, కొచ్చర్ల కోటరవి పాల్గొన్నారు.


జయంతి మహోత్సవాల్లో ఎంపీ ఈటల రాజేందర్, గరికపాటి నర్సింహారావు

లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

అబ్దుల్లాపూర్‌మెట్, మే 4(ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతున్న వ్యక్తిని లారీ ఢీకొట్టగా తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా, ఝరాసంగం మండలం ఎదులపల్లికి చెందిన బండి విసేష్‌కుమార్(30) డ్రైవర్. కాగా ఆదివారం ఉదయం పెద్దఅంబర్‌పేట్ ఔటర్ రింగురోడ్డు జంక్షన్ వద్ద విజయవాడ జాతీయ రహదారిని దాటుతున్నాడు. అదే సమయంలో ఔటర్ టోల్ ప్లాజా దాటి విజయవాడ జాతీయ రహదారిపైకి వచ్చిన లారీ(ఓఆర్07డబ్ల్యూ 6060) విసేష్‌కుమార్‌ను ఢీకొట్టి తలపై నుంచి వెళ్లింది. ఈ ఘటనలో అతడి తల పగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు అక్కడికి చేరుకుని పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.